మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# రేపు పాలమూరుకు భారత భగీరథ జనకల్పన యాత్ర..!

## సగర బంధువులంతా విజయవంతం చేయాలి

## సగర సంఘం మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు ప్రణీల్ చందర్



ప్రణీల్ చందర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 24 ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న భారత భగీరథ జన సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని సగర సంఘం మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు ప్రణీల్ చందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాత్ర మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా గద్వాలలోకి ప్రవేశిస్తుందని, సాయంత్రం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సగర భవనానికి చేరుకుంటుందని వెల్లడించారు. కావున సగరులందరూ పెద్ద ఎత్తులో పాల్గొని భారత భగీరథ యాత్రకు స్వాగతం పలకాలని కోరారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో సగరులను వివిధ పేర్లతో పిలువబడుతున్నారు. కాని సగరులంతా ఒక్కటే అనే నినాదంతో భారత ప్రభుత్వానికి తెలియాలి అనే ఉద్దేశంతో ఈ యాత్రను నిర్వహిస్తున్నట్లు ప్రణీల్‌చందర్ పేర్కొన్నారు. ఢిల్లీలో ప్రారంభమైన ఈ యాత్ర 29 ఫిబ్రవరి 2024 రోజున రామ్‌లీలా మైదానంలో పెద్ద బహిరంగ సభతో ముగుస్తుందని, భారతదేశంలో సగరులు 15 నుంచి 20 కోట్ల జనాభా ఉందని ప్రభుత్వానికి తెలియాలన్నదే ఈ యాత్ర ఉద్దేశమని స్పష్టం చేశారు. భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఉన్న సగరుల గురించి పలు విషయాలు తెలియపరుస్తారు. కావున అందరు రేపటి యాత్రను విజయవంతం చేయాలని కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందంజలో ఉండాలి...

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్24,ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నియోజ కవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు అన్ని విధాల సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞత సభ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెద్దమందడి మండలం ముందరి తండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటినుండి తనకు అండగా నిలిచి తన విజయానికి అహర్నిషలు కష్టపడిన ముందరి తండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు ముఖ్య నాయకులకు అందరికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం నుంచి తన గెలుపు కోసం పార్టీ శ్రేణులు శ్రమించారని అలాంటి వారినందరన్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారన్నారు. నవంబర్ 30వ తేది నాటికి తన వెంట ఉన్న ప్రతి ఒక్కరిని మరిచిపోలేదని, స్థానిక సంస్థలోనూ వారికే మొదటి ప్రాధాన్యత ఉంటుందని గ్రామాల్లోని నాయకుల సమాలోచనల మేరకే ముందుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ జయంతి శంకర్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చీకర్ చెట్టు తండా సర్పంచ్ రాధాకృష్ణ, వెల్టూర్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఘణపురం సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, మాజి జడ్పీటిసి సోలిపురం రవిందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాయక్, గ్రామ వార్డు సభ్యులు , కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెం.46ను రద్దు చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు వినతి...



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి,డిసెంబర్ 24 ప్రభాతవార్త:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో నెం.46ను అమలు చేసి నిరుద్యోగ యువతీ, యువకులకు అన్యాయం చేసిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో నెం.46ను రద్దుచేసి నిరుద్యోగులకు న్యాయంచేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డికి నిరుద్యోగ పోలీస్ అభ్యర్థులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నిరుద్యోగ పోలీస్ అభ్యర్థులు మాట్లాడుతూ 2022-23 పోలీస్‌నియామకాల్లో మాకు తీవ్ర అన్యాయం జరిగిందని, జీవో నెం.46 వల్ల ఉమ్మడి హైదరాబాద్ జిల్లాకు 53శాతం రిజర్వేషన్ కల్పించి, మిగతా జిల్లాలకు 47శాతం కల్పించడం వల్ల గ్రామీణ స్థాయిల్లోని నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడంలేదన పేర్కొన్నారు. ఈ జీవో వల్ల గ్రామీణ జిల్లాలో 130కిపైగా మార్కులు వచ్చిన ఉద్యోగాలు రావడంలేదని, హైదరాబాద్‌లో 80 మార్కులు వచ్చిన ఉద్యోగాలు వస్తున్నాయని, దీని వల్ల చాలా మంది నిరుద్యోగ అభ్యర్థులు నష్టపోతున్నారని, ఇట్టి విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి జీవో నెం.46ని రద్దుచేసి నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందించిన వారిలో జిల్లెల్ల మాజీ సర్పంచ్ గుమ్మకొండ రాములు, కౌన్సిలర్లు ఏజాస్, హన్మనాయక్, పోలీస్ నిరుద్యోగ అభ్యర్థులు ఎముక రాము, తదితరులు ఉన్నారు.

## క్రీడలతో అంతర్జాతీయ గుర్తింపును పొందవచ్చు..

### వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి టౌన్,డిసెంబర్ 24,ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ఉన్నత చదువులతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే ప్రపంచ వ్యాప్తి గుర్తింపు పొందవచ్చునని విద్యార్థులు చదువుతూపాటు క్రీడల పై దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి పట్టణంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 17 కరాటే పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హాలో జిల్లాల నుంచి హైదరాబాద్ షాద్నగర్ జడ్చర్ల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రంగారెడ్డి వరంగల్ నిజామాబాద్ నాగర్ కర్నూల్ గద్వాల నిర్మల్ మెదక్ ఆసిఫాబాద్ ఖమ్మం జిల్లాల నుంచి 1800 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నట్లు జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సర్వసాధారణమని గెలిచిన ఓడిపోయిన విజేతలకే ఎక్కువ పట్టుదల ఉంటుందని ప్రతి ఒక్కరు గెలుపు ఓడిపోయిన విజేతలకే ఎక్కువ పట్టుదల ఉంటుందని ప్రతి ఒక్కరు గెలుపు ఓటముల పై దృష్టి సారించకుండా కేడపై శ్రద్ధ వహించి విజయం సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు విజయ్ కుమార్ రెహమతుల్లా శేఖర్ రాము సురేందర్ రాఘవేంద్ర సరేందర్ జంపన్నలతోపాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



అండర్ 17 కరాటే పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# తెలంగాణ పోరాట యోధుడి..

# విగ్రహ ఏర్పాటుకు కృషిచేస్తా..!

### తొలి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి మల్లికార్జున్ కృషివల్లే మహబూబ్‌నగర్ రైల్వేస్టేషన్ అభివృద్ధి: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 24 ప్రభాతవార్త :** తొలి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన పోరాట యోధుడు స్వర్గీయ డా. మల్లికార్జున్ అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలోని స్వర్గీయ డా. మల్లికార్జున్ వర్థంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి తెలంగాణ రాష్ట్ర సాకారానికి నాడు మర్రి చెన్నారెడ్డి, వెంకటస్వామితో కలిసి వేసిన బీజం పడిందని గుర్తు చేశారు. నాడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న తెర వెనుక ఉండి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం తాను చేసిన కృషి అమోఘమన్నారు. విద్యార్థి విభాగంలో తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించారని గుర్తు చేశారు. కుల మతాలకతీతంగా, ప్రాంతం, వర్గం, జాతి చూడకుండా అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసిన మహానేత అని కొనియాడారు. మల్లికార్జున్ చేసిన కృషి వల్లనే మహబూబ్‌నగర్ రైల్వే అభివృద్ధికి బాటలు వేసిందని, ఇంకా సౌత్ ఇండియన్ రైల్వేలో ప్రత్యేక గుర్తింపు ఉందంటే అది కేవలం మన మల్లికార్జున్ వల్లనే అని ఆయన చెప్పారు. ఇలాంటి నాయకులు సమాజానికి సేవ చేసేందుకు మాత్రమే పుడతారని ఆయన చెప్పారు. రాష్ట్ర రాజధానిలో మల్లికార్జున్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

**ప్రజా సంక్షేమం కోసం కలసి రావాలి..**

ఎమ్మెల్యే కార్యాలయంలో ఎప్పుడు అందుబాటులో ఉంటా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలగకుండా ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకుందామని అలాగే ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం సిపిఎం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ప్రజల సమస్యల కోసం పార్టీలకతీతంగా పని చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ప్రజలకు సమస్యలు లేనప్పుడు సంతోషంగా ఉంటారని, వారి సమస్యలను పరిష్కరించేందుకు కలిసి పని చేద్దామని ఆయన అన్నారు. రూల్ ఆఫ్ లాను గౌరవించాలని, చట్టాన్ని గౌరవించి, ప్రజలకు వారి సమస్యలను పరిష్కరించి, అభివృద్ధిలో ముందుకు పోదామని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై రాజకీయాలు చేయరాదని, రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే ఉండాలని అనంతరం అభివృద్ధి కోసం పని చేయాలని ఆయన సూచించారు. సమస్యలు వినడమే కాదు వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీ కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, భాగ్యలక్ష్మి మల్లికార్జున్, మను మల్లికార్జున్, బెక్కరి అనిత, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయిబాబా, జిల్లా ఎస్టీ సెల్ ఛైర్మన్ లింగంనాయక్, ఐఎన్‌టియుసి అధ్యక్షుడు రాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి, ప్రదీప్‌కుమార్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలీ, కాంగ్రెస్‌పార్టీ నాయకులు సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ గంజి ఆంజనేయులు, సిజె బెనహర్, పట్టణ మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కిషన్ నాయక్, తహసిల్దార్‌తో పాటు టి. రాజేందర్‌రెడ్డి, చంద్రకాంత్, రాజ్‌కుమార్, సీనియర్ నాయకులు రామిరెడ్డి మహిళ జిల్లా కార్యదర్శి వి. పద్మ, కుర్మయ్య, ప్రశాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి హన్మంతు, మాణిక్యరాజు,తదితరులు పాల్గొన్నారు.



మల్లికార్జున్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే




ఎమ్మెల్యేకు మెమోరాండం అందజేస్తున్న సిపిఎం నాయకులు

## చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం..!

- ధ్వజారోహణం పూజతో ఉత్సవాలకు శ్రీకారం
- అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు
- సాంప్రదాయరీతిలో పూజలు

**దేవరకద్ర,డిసెంబరు 24 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న దేవరకద్ర మండలంలోని చిన్న రాజమూర్ శ్రీ ఆంజనేయ స్వామి భ్రహ్మోత్సవాలు ఆదివారం అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. అందులో భాగంగానే స్వామి వారి సన్నిధిలో ధ్వజారోహణం పూజా కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్తానం ముందున్న ధ్వజస్థంభం వద్ద ఈ పూజా కార్యక్రమాన్ని ప్రత్యేక పూజల అనంతరం నిర్వహించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. అలాగే పంచామృతాభిషేకం, అలంకరణ, పవమానహోమం, హంసవాహనసేవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని వివిధ ప్రాంతాలనుండి దేవస్థానానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విరాట్‌ను వివిధ రకరకాల పూలతో పాటు వివిధ ఆభరణాలతో సార్వాంగ సుందరంగా అలంకరించారు. దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి వారిని భక్తులు తమ ఇలవేల్పుదైవంగా కొలుస్తారు. అంతటి విశిష్టత గల స్వామి వారి భ్రహ్మోత్సవాలు ఈ నెల 28 వరకు జరుగనున్నా యి. ఉత్సవాలలోని ప్రధానఘట్టమైన స్వామి వారి రథోత్సవాన్ని ఈ నెల 26న రాత్రి నిర్వహించనున్నారు.





హోమం నిర్వహిస్తున్న పురోహితులు



ధ్వజారోహణం నిర్వహిస్తున్న పురోహితులు (అలంకరణలో ఆంజనేయస్వామివారు)

**ఘనంగా శ్రీనివాసకళ్యాణం..**

దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి భ్రహ్మోత్సవాల భాగంగా స్వామి వారి శ్రీనివాసకళ్యాణం పూజా కార్యక్రమాన్ని కన్నులపండువలా నిర్వహించారు. పల్లకిసేవ తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ సునిల్‌కుమార్‌చారి, వ్యవస్థాపక వంశీయులు గోపాలచారి, భీమాచారి, రాఘవేంద్రాచారి, హనుమేశచారి, పరిమళాచారి, మేనేజర్ ప్రసాద్, గ్రా మస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**నేడు ప్రభోత్సవం....**

దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి భ్రహ్మోత్సవాల భాగంగా స్వామి వారి సన్నిధిలో సోమవారం స్వామి వారి ప్రభోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని ప్రభవాహనంపై ఊరేగిస్తారు. అలాగే పంచామృతాభిషేకం, అలంకరణ, అశ్వవాహనసేవ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

## బొందల కుండా స్టేజీ వద్ద

# ఘోర రోడ్డు ప్రమాదం

### రెండు కార్లు ఎదురెదురుగాఢీ

### ఐదుగురు మృతి, మగ్గురి పరిస్థితి విషమం



ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తులు

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 24 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని బొందలకుంట స్టేజీ వద్ద ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఐదుగురు మృతి చెందారు. ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. కర్ణాటక పాసింగ్‌తోనే ఉన్నకారు మహారాష్ట్ర పాసింగ్‌తో ఉన్న మరోకారు బొందలకుంట గ్రామస్టేజీ దరిదాపులో మలుపు దగ్గర వేగంగా ఢీకొనడంతో రెండు కార్లలో ఏడుగురు ప్రయాణీకులు ఉండగా అందులో ఐదుగురు కారులో ఇరుక్కుని చనిపోగా ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటనతో అక్కడ హృదయ విదారకంగా మారింది. సంఘటన స్థలానికి మక్తల్ పోలీసులు చేరుకుని సహాయ చర్యలు చేపట్టగా రెండు కార్లలో చనిపోయిన వాళ్ల గాయపడ్డ వాళ్లు ఎవరన్న వివరాలు తెలియాల్సి ఉంది.

## జూరాల కుడి కాలువకు నీటి విడుదల

### నీటిని విడుదల చేయించిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

**ఇటిక్యాల,డిసెంబరు 24 ప్రభాతవార్త :** మండల పరిధిలోని జూరాల కుడికాలువ కింద సాగుచేసిన పంటలకు కాల్వల ద్వారా నీటి విడుదల లేకపోవడంతో పంటలు ఎండిపోయే అవకాశం ఉందని మండల రైతులు తీవ్రంగా నష్టపోతారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. స్పందించిన ఆయన ప్రాజెక్టు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి జూరాల కుడి కాలువకు సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరగా స్పందించిన అధికారులు కాల్వకు నీటిని విడుదల చేశారు. అందుకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌కు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సమీక్షలో జిల్లా కలెక్టర్,ఎస్పీ, అదనపు కలెక్టర్

**ఇటిక్యాల,డిసెంబరు 24 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఆదివారం తెలంగాణ సచివాలయంలో ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు అదనపు కలెక్టర్లకు సమీక్ష సమావే శం నిర్వహించారు. ఈ సమీక్షకు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లాఎస్పీ రితిరాజ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ముఖ్య మంత్రి జరిపిన సమీక్షలో పాల్గొన్నారు.



సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీ రితిరాజ్

# అందరూ సంతోషంగా క్రిస్మస్‌ను జరుపుకోవాలి..

### బ్రెయిన్ డెడ్ అయిన కుటుంబానికి ఆర్థికసాయం...
### క్రైస్తవులకు క్రిస్మస్ దస్తులు పంపిణీ....
### దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి..

**కొత్తకోట,డిసెంబర్ 24,ప్రభాతవార్త :** క్రిస్మస్ పండగను అందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో క్రైస్తవులకు ప్రభుత్వం నుండి వచ్చిన దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా క్రైస్తవులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం గ్రామంలో నక్కల రాము ఇటీవల రోడ్ ప్రమాదంలో గాయలై చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ తో చనిపోవడం జరిగింది. కుటుంబ సభ్యులు అనుమతితో అవయవ దానాలు చేయగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం చేశారు. అనంతరం కొత్తకో ట మండలం రాయిని పేట గ్రామంలో ఎంపీటీసీ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఆ తర్వాత గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. బేతని చర్చిలో ఏర్పాటు చేసిన మినీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ రాయినిపేట గ్రామం పెద్ద ఎత్తున నాకు మెజార్టీ ఇచ్చినందుకు గ్రామానికి రుణపడి ఉంటానని అన్నారు. గ్రామ అభి వృద్ధికి నా వంతు సహకారం కచ్చితంగా ఉంటుందని ఏ అవసరం ఉన్న మీకు ఎప్పుడు అందుబాటులో ఉంది మీకు న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిచుపట్టి, ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రావుల జితేంద్రనాథ్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రావుల సురేంద్రనాథ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, పాలెం బాలరాజు, కనిమెట్ట పెంటయ్య, ప్రవీణ్ కుమార్, యువకులు కరాటే శివ, బొజ్జన్న, సంతోష, శివ, రాజు, మన్యం, సురేష్, ప్రభాకర్, బాలయ్య, జయ్ తదితరులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం.రాజేంద్ర ప్రసాద్

## యాదవ్‌ను సన్మానించిన న్యాయవాది గోవిందు

**శ్రీరంగపురం మండలం,డిసెంబర్ 24,ప్రభాతవార్త :** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,శ్రీరంగపురం జడ్పిటిసి ఎం.రాజేందర్ ప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు న్యాయవాది గోవిందు శ్రీరం గపురం మండల కేంద్రంలో సన్మానం చేయడం జరిగింది. న్యాయవాది గోవిందు మాట్లాడుతూ.. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం తో పాటు వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో కాం గ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డిని అ త్యధిక మెజార్టీతో గెలిపించినందుకు అభినందిస్తూ సన్మానం చేయడం జరిగిందన్నారు. రాజేంద్ర ప్రసా ద్ యాదవ్ రానున్న రోజుల్లో ప్రజలకు మరింత సేవ చేయాలని గోవిందు కోరారు. సీఎం రేవంత్ రెడ్డి పెట్టిన 6 గ్యారెంటీ పథకాలను నిజమైన లబ్ధిదారులకు చేరే విధంగా, నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.



## ప్రభుత్వ క్రిస్మస్ కానుకల పంపిణీ..

**ఇటిక్యాల,డిసెంబరు 24 ప్రభాతవార్త :** క్రిస్మస్ పండగను పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ వద్దేపల్లి దేవేంద్ర, కాంగ్రెస్ పార్టీ అలంపూర్ తాలూకా కో ఆర్డినేటర్ పచ్చర్లకుమార్ చేతుల మీదుగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం క్రిస్మస్ పండగ కొత్త కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం క్రైస్తవులకు దుస్తులు కానుకలను పంపిణీ చేయడం అభినందనీయమని సందర్భంగా క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు వారికి తెలిపారు. కార్యక్రమంలో సంఘ కాపరులు,సంఘ పెద్దలు క్రిస్టియన్ సోదరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మార్మోగిన అయ్యప్ప నామస్మరణ..

**బిజినేపల్లి,డిసెంబరు 24 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని నాగపురి నాగరాజు ఇంట్లో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజలతో కాలనీ అయ్యప్ప నామస్మరణ మధ్య ఓలలాడింది. గురుస్వామి కుమ్మరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అయ్యప్ప నామస్మరణ మధ్య ఓలలాడింది. గురుస్వామి కమ్మరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అ య్యప్ప ఆలయ ప్రధాన అర్చకులు నరసింహులయ్య వేదమంత్రోచ్చారణ మధ్య అయ్యప్ప, గణపతి, సుబ్రహ్మణ్య ఉత్తవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృత అభిషేకం నిర్వహించి అర్చన, అష్టోత్తర శతనామావళి జరిపారు. పదునెట్టాంబడి ప్రత్యేక పూజలను నిర్వహించిన గురుస్వామి అయ్యప్ప స్వాములచే కర్పూర హారతులను అందించారు. ప్రత్యేక పూజల్లో ఇండ్ల శ్రీనివాసులు, పులెందర్‌రెడ్డి, సురెందర్, కుమ్మరి శ్రీను, కుమ్మరి రాజు, భానుప్రకాశ్‌రెడ్డి, తుమ్మల వెంకటయ్య,గుబ్బరవి, ఈర్ల శ్రీకాంత్, నరెందర్ తదితర అయ్యప్ప మాలాధారణ స్వాములు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం..



**శ్రీరంగపురం,డిసెంబర్ 24,ప్రభాతవార్త :** మండలం పరిధిలోని జానం పేట గ్రామానికి చెందిన పోగుల నరేస్ చిన్నంబాయి మండ లం వెలగొండ గ్రామంలో శుక్రవార ము రోజు హార్వెస్టర్ మిషన్ కింద ప డి మరణిచడం జరిగింది. ఈ విష యం ఆ గ్రామ నాయకుల ద్వారా తె లుసుకున్న మాజీ పార్లమెంట్ సభ్యు లు,వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి మృతుని తల్లిదండ్రు లు పోగుల బాలస్వామి, నాగమ్మ కి ఫోన్‌లో మాట్లాడి వారికి మనోధైర్యం చెప్పారు, రావుల చంద్రశేఖర్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సాయం జానంపేట బిఆర్ఎస్ నాయకుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నాయ కులు వారణాసి, నాగరాజు ఆచారి, మాధవరెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, చాపల పరుశరాముడు, మల్లేష్ యాదవ్, వాకిటి చిన్న కురుమన్న, ఖయ్యూమ్, వేణుగోపాల్ అనంతమ్మ, జానం పేట గ్రామానికి చెందిన నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అందరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

**వనపర్తి టౌన్,డిసెంబర్ 24,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర, భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రేపు సాయంత్రం 4:30 గంటలకు,క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలుపుటకు వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం (నాగవరం దగ్గర ) క్రిస్మస్ వేడుకలు జరుగును తెలంగాణ రాష్ట్ర సాధకులు మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి క్రిస్మస్ కేక్ కట్ చేయుదురు కావున బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఉద్యమ కారులు,అభిమానులు పాల్గొనవలసిందిగా మనవి. పలుస రమేష్‌గౌడ్ పార్టీ అధ్యక్షు లు,గంధం పార్టీ ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి పత్రిక ముకంగా తెలిపారు.



## క్లాస్మేట్ క్లబ్ డివిజన్ అధ్యక్షులుగా చిగుళ్లపల్లి రమణకుమార్ ఎన్నిక

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో క్లాస్మెట్ క్లబ్ సమావేశాన్ని వ్యవస్థాపక అధ్యక్షులు వాస రాఘవేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు కందూరి లక్ష్మణస్వామిల ఆధ్వర్యంలో నిర్వహించారు. క్లాస్మెట్ క్లబ్ డివిజన్ అధ్యక్షులుగా చిగుళ్లపల్లి రమణకుమార్ డివిజన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎండీ. ఖాజా, కోశాధికారిగా కూన రవికిరణ్, ఉపాధ్యక్షులుగా డివి.నారాయణలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాంమోహన్, డివిజన్ అధ్యక్షులు ఎస్.చంద్రమోహన్‌రెడ్డి, శ్రీనివాసులు, స్వామి, లక్ష్మణస్వామి, సంబు, పాండు, క్లబ్ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.




## మన్యంకొండలో వైభవంగా శేషవాహనసేవ..!

**దేవరకద్ర,డిసెంబరు 24 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి శేషవాహనసేవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి శనివారం దేవస్థానంలో స్వామివారి తిరుచ్చిసేవ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తారు. అయితే విశేష ఏకాదశి(ముక్కోటి ఏకాదశి) వేడుకల సందర్భంగా స్వామి వారి ఈ పవిత్ర శేషవాహనసేవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని శేషవాహనంపై ఊరేగించారు. దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న సభామండపం వరకు శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామి వారి శేషవాహనసేవ నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామస్మరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. వేడుకలకు హాజరైన భక్తులు స్వామి వారి సేవను చూసి భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని ఉత్తరద్వారం వద్దకు తీసుకెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనాలకు భక్తులను అనుమతించారు. అక్కడ కూడ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


హారతి ఇస్తున్న చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్


అలంకరణలో స్వామివారు


శేషవాహనసేవ నిర్వహిస్తున్న పుజారులు

**-అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..**

మన్యంకొండలో శేషవాహనసేవ సందర్భంగా స్వామి వారు శేషవాహనంపై శ్రీదేవిభూదేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్తకోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ. శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి దేవరకద్రలో ఆంజనేయస్వామి ఉత్సవాలు ..

### -26న తెల్లవారుజామున రథోత్సవం

**దేవరకద్ర,డిసెంబరు 24 ప్రభాతవార్త:** దేవరకద్రలో కొలువుదీరిన శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఉత్సవాలు సోమవారం నుండి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏడాది స్వామివారి ఉత్సవాలను పట్టణప్రజలు అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామివారి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవాలలోని మొదటిరోజు స్వామి వారి సన్నిధిలో మన్యుసూక్త పునశ్చరణ హోమాన్ని దేవస్థానంలో సాంప్రదాయరీతిలో పురోహితులు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విగ్రహాన్ని రకరకాలపూలు, వివిధ ఆభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబుచేసి అలంకరించనున్నారు. అలాగే పురోహితుల అధ్వర్యంలో వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తారు.

**నేడు అఖండభజన ప్రారంభం..** శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఉత్సవాలలో భాగంగా సోమవారం దేవస్థానం ముందు పచ్చనిపందిరి వేసి అఖండ భజన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించనున్నారు. అలాగే ఉత్సవాలలోని ప్రధాన ఘట్టమైన రథోత్సవాన్ని ఈ నెల 26 తెల్లవారుజామున స్వామి వారి రథోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణప్రజలు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారికి వివిధ పూజలు నిర్వహించనున్నారు.


అలంకరణలో వారి మూల విగ్రహం


దేవరకద్రలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంతి

### బాధితులను పరామర్శించిన వనపర్తి ఎమ్మెల్యే

**వనపర్తి టౌన్,డిసెంబర్ 24,ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో చేయి విరిగిపోయిన నాగవరం గ్రామానికి చెందిన మంగలి సత్యమును ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి నాగవరంలోని తన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రమాదానికి జరిగిన కారణాలను అడిగి తెలుసుకున్నారు, తనకు ఎలాంటి ఇబ్బంది లేదని మేలైన చికిత్స చేసుకోవాల్సిందిగా సూచించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు పార్టీ పెద్దలు తదితరులు ఉన్నారు.



వనపర్తి పట్టణం గాంధీ చౌక్ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త రాజు కు గత 15 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోయింది. విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘా రెడ్డి ఆదివారం ఆయన నివాసంకి వెళ్లి పరిమర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రమాదానికి జరిగిన కారణాలను అడిగి తెలుసుకొని ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కౌన్సిలర్లు పెద్దలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



### గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె సందర్బంగా,కార్మికులకు

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలి..

**వనపర్తి టౌన్,డిసెంబర్ 24,ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా సిఐటియు కార్యాలయంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం, జిల్లా అధ్యక్షులు హనుమంతు నాయక్ అధ్యక్షత నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలుగా హాజరై ప్రసంగిస్తున్న సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు తెలంగాణ ఉద్యోగులు, కార్మికుల, ప్రజల ఆకాంక్షల మేరకు నూతన ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ, కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాడని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆశిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నది. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు తమ సేవలు అందించిన గ్రామపంచాయతీ సిబ్బందికి తమరి ఎన్నికల్లో మేని ఫెస్టోలో పొందుపరిచిన విధంగా పెర్మనెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, కారోబార్. బిల్ కలెక్టర్లు, గుమస్తాలను సహాయ కార్యదర్శులుగా నియమిస్తామనే హామీల అమ్ములకు సత్వరమే చర్యలు తీసుకోగలరని. ఆలోపు ఇతర శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సో ర్సింగ్ సిబ్బందికి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచినట్లుగానే. గ్రామ పంచాయతీ సిబ్బందికి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచినట్లుగానే. గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచాలని మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేసి. పాత కేటగిరీను పునరుద్దించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న, జూలై, ఆగస్టు నెలలో 34 రోజులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్న సందర్బలలో, సమ్మెలకు మద్దతు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ. నూతనంగా రాష్ట్రంలో అధికారం లోకి వచ్చింది కాబట్టి, ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి. రాములు. కోశాధికారి, పుష్పలత. జిల్లా నాయకులు. దాసు చంద్రశేఖంర్ యాదగిరి. అనిప్, బాలకృష్ణచారి. సుగ్రీవుడు. ఎల్లయ్య. శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, నాగన్న, బాగ్యమ్మ దేవమ్మ వివిధ గ్రామాలకు సంబంధించిన గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.




### ఆల్ ఇండియా పోటీలకు పియు జట్టు పయనం

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 24 ప్రభాతవార్త :** సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఆల్ ఇండియా పోటీలకు పాలమూరు విశ్వవిద్యాలయం బాలికల జట్టు పయన మైంది. ఈ మేరకు ఒడి శాలోని భువనేశ్వర్‌లో ఈనెల 26 నుం చి 29 వరకు నిర్వహించే అథ్లెటిక్ పోటీల్లో పియు క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పియు విసి లక్ష్మీకాంత్ రాథోడ్ క్రీడాకారులను అభినందించి ట్రాక్ సూట్ అందజేశారు. విజయం సాధించి పాలమూరు విశ్వవిద్యాలయం పేరు ప్రతిష్టలు మరింత పెంచాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పియు రిజిస్ట్రర్ గిరిజా మంగతా యారు, ఓఎస్డీ మధుసూద న్‌రెడ్డి, పిడిలు వై. శ్రీనివాసులు, ఆర్. శ్రీనివాసులు కోచ్ రాధిక పాల్గొన్నారు.



## వజ్రోత్సవాలను విజయవంతం చేద్దాం..!

**బిజినేపల్లి,డిసెంబరు 24 ప్రభాతవార్త :** పాలెం విద్యాసంస్థల వజ్రోత్సవాలను విజయవంతం చేయడంలో ప్రతి పూర్వ విద్యార్థి భాగస్వామ్యం కావాలని పూర్వ విద్యార్థి డా. అనుపటి మల్లికార్జున్ కోరారు. వచ్చే ఏడాది జనవరి 28న నిర్వహించ తలపెట్టిన వజ్రోత్సవాల సన్నాహక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. పాలెం విద్యాసంస్థల్లో విద్యాబుద్దులు నేర్చిన వారెందరో దేశ విదేశాలతోపాటు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. నాడు పాలెం అంటే బడి అని ఎంతోమంది నిరుపేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన విద్యాలయంగా పలువురు తమ చిన్ననాటి గుర్తులు నెమరువేసుకున్నారు. పాలెం విద్యా సంస్థల్లో చదివిన ప్రతి విద్యార్థి ఈ సమావేశానికి హాజరై తాము ఇంత స్థానానికి ఎదగడానికి కారణమైన తోటపల్లి సుబ్రహ్మణ్యం రుణం తీర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వజ్రోత్సవాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ ముఖ్య అతిథిగా ఆహ్వానించనున్నట్లు తెలిపారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని భావించిన విద్యా సంస్థలను స్థాపించి తన ఆలోచనలు ఆచరింపజేసి పేదింటి విద్యా కుసుమాలకు చదువులు చెప్పించారని, ఆయన నాటిన విద్యావృక్షం 75 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ సంబరాలను అంబరాన్నంటే విధంగా జరుపుకుందామని కోరారు.



వజ్రోత్సవాల సమావేశంలో మాట్లాడుతున్న డా. మల్లికార్జున్



వజ్రోత్సవాల నిర్వహణకు చెక్కులు అందజేస్తున్న పూర్వ విద్యార్థి

వజ్రోత్సవాల నిర్వహణ కోసం డా. అనుపటి మల్లికార్జున్ 18 వేల రూపాయలను అందించారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్‌రావు, ఎన్.జగదీశ్వర్ పదివేల చొప్పున విరాళాలు అందించారు. సమావేశంలో ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, బుడ్డయ్య, మోహన్‌బాబు, కృష్ణగౌడ్, బుడ్డయ్య, మోహన్‌బాబు, కృష్ణగౌడ్, లక్ష్మీకాంతం, హనుమంతరావు, సొప్పరి కాశన్న, కొంకలి యాదగిరి, జగదీష్, గోపాలస్వామి, శివకుమార్, చంద్రశేఖర్, జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలంతా నా మనుషులే..!

**హన్వాడను అవినీతి రహితంగా అభివృద్ధి చేసుకుందాం**
**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**
**కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ**

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 24 ప్రభాతవార్త :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరికీ అందించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హన్వాడ మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలంతా తన మనుషులే, అందరం కలిసి హన్వాడను అవినీతి రహితంగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. హన్వాడ వారికి ఆవేశం ఎక్కువ అలాగే ప్రేమ కూడా ఎక్కువే అని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించే విధంగా అధికారులు పని చేయాలని సూచించారు. హన్వాడ మండలానికి అధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేసుకుందామని ఆయన అన్నారు. అన్ని రకాల శాఖాధికారులు వారి వారి శాఖలకు చెందిన సమస్యలు తన దృష్టికి తీసుకుని రావాలని తగు విధమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. వచ్చే 5 సంవత్సరాల కాలంలో హన్వాడను రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలపాలని దానికోసం అందరు పని చేయాలని ప్రజలను, అధికారులను, ప్రజా ప్రతినిధులను ఆయన కోరారు. ఆరోగ్య కేంద్రాన్ని అప్‌గ్రేడ్ చేసుకుందామని అలాగే మండలంలోని ప్రతి పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు నింపేందుకు తగు విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం హన్వాడ మండల కేంద్రంలో మండల జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం కోసి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు ప్రజల పాలన ప్రారంభమైందని, మేము పాలకులము కాదు, సేవకులము అని అన్నారు. రీ ఆర్గనైజేషన్‌లో భాగంగా వేపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే ప్రతి గ్రామానికి, ప్రతి తండాకు రవాణా సౌకర్యాలు మెరుగు పరచడానికి రోడ్డు నిర్మాణం చేయిస్తామని ఆయన తెలిపారు. విద్యకోసం ఈసారి బడ్జెట్‌లో అధిక శాతం నిధులు వెచ్చిస్తామని ఆయన చెప్పారు. అలాగే అవసరమైన విధంగా కమ్యూనిటీ హాల్‌ల నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. హన్వాడ మండలంలోని గ్రామాలలోని సమస్యలు తన దృష్టికి తీసుకుని రావాలని జర్నలిస్టు మిత్రులను కోరారు. అనంతరం మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు పూజారి తండాలోని మారెమ్మ అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో హన్వాడ గ్రామ సర్పంచ్ రేవతి సత్యం, ఎంపిపి బాలరాజు, జడ్పీటిసి విజయనిర్మల, తహసిల్దార్ కిష్టానాయక్, ఎంపిడిఓ ధనుంజయగౌడ్, కౌన్సిలర్ లతాశ్రీ, జిల్లా ఎస్టీసెల్ చైర్మన్ లింగంనాయక్, లక్ష్మణ్ నాయక్, శేఖర్‌నాయక్, యాదగిరి నాయక్, రవినాయక్, రమేష్‌నాయక్ పాల్గొన్నారు.


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న హన్వాడ జర్నలిస్టులు


కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులతో ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం..



**జడ్చర్ల,డిసెంబరు 24 ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీలోని 14వ వార్డు సంజీవయ్య కాలనీకి చెందిన జైకె నరసింహులు సోదరి దూళ్లలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మె ల్యే లక్ష్మారెడ్డి బాధిత కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ మేరకు స్థానిక కౌన్సిలర్ కోనేటి పుష్పలత బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల నగదును అందజేశారు.

## కొడంగల్ నియోజకవర్గం నారాయణపేట జిల్లాలోనే కలపాలి..

### సీఎం రేవంత్‌రెడ్డికి గవినోళ్ల శ్రీనివాస్ లేఖ

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 24 ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గం మొత్తాన్ని మహబూబ్‌నగర్ జిల్లాలో కలపాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకుని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. అదే నిజం అయితే మొత్తం కొడంగల్ నియోజకవర్గం నారాయణపేట జిల్లాలో కలపాలని నారాయణపేట నియోజకవర్గం సామాజిక కార్యకర్త, తెలంగాణ ఉద్యమకారుడు గవినోళ్ల శ్రీనివాస్ లేఖ ద్వారా తెలియజేశారు. కొడంగల్ నియోజకవర్గం మొత్తం నారాయణపేట జిల్లాకు ఆనుకుని ఉంటుంది. కొడంగల్ నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మద్దూరు, గుండుమాల్, కొత్తపల్లి, కోస్గి మండలాలు నారాయణపేట జిల్లాలో ఉన్నాయి. మిగిలిన మండలాలు వికారాబాద్‌లో ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా అయితే కొడంగల్‌కి దూరం అవుతుంది. అన్నింటికి అంటే ముఖ్యం నారాయణపేట జిల్లాలో కాకుండా మహబూబ్‌నగర్ జిల్లాలో కలిపితే నారాయణపేట జిల్లా ఉనికికే ప్రమాదం వస్తుంది. ఈజిల్లాలో ఉన్న కొడంగల్ నియోజకవర్గంలోని నాలు మండలాలు పోతే ఈ జిల్లా చాలా చిన్న జిల్లా అవుతుంది. 9 మండలాలు మాత్రమే మిగులుతాయి అభివృద్ధి చెందదు. నారాయణపేట జిల్లా అనే దానికి అర్థం ఉండదని సీఎం రేవంత్‌రెడ్డికి దృష్టికి తెచ్చినట్లు లేఖలో తెలిపారు.

## ఉస్మానియా ఉద్యమకారుడిని కోల్పోవడం బాధకరం...

### గుండెమోని శివరాం ముదిరాజ్ 3వ వర్ధంతి వేడుకలు



**కల్వకుర్తిరూరల్, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**ఉద్యమాలకు ఊపిరి పోసిన ఉస్మానియా గడ్డపై విద్యార్థుల సమస్యలకై పోరాటం చేసిన ఉస్మానియా ఉద్యమకారుడు గుండెమోని శివరాం ముదిరాజ్‌ను కోల్పోవడం ఎంతో బాధకరమని మార్చాల గ్రామ యువకులు పేర్కొన్నారు. గుండెమోని శివరాం ముదిరాజ్ 3వ వర్ధంతిని పురస్కరించుకొని మార్చాల గ్రామ యువకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి ఉద్యమాల గడ్డ యూనివర్సిటీ ఒడికి చేరి అక్కడ ఎన్నో ఉద్యమాల్లో, పోరాటాల్లో పాలు పంచుకొని ఈ ప్రాంత బిడ్డలకు అండగా నిలిచి వారి విద్యాభివృద్ధులకు కృషి చేశారని పేర్కొన్నారు. ఒక ఉద్యమ కెరటాన్ని అనతి కాలంలోనే కోల్పోవడం చాలా బాధకరంగా ఉందని, ఉద్యమ నాయకుడిగా మార్చాల గడ్డపై గుండెమోని శివరాం ముదిరాజ్ నిలిచిపోతాడని వారు పేర్కొన్నారు. కార య్క్రమంలో గ్రామ యువకులు పేర్కొన్నారు.

## స్థానిక సంస్థలలో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుదాం..

### బిఎస్పీ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎంసి కేశవ్‌రావు

**ఉండవెల్లి,డిసెంబరు 24 ప్రభాతవార్త :** ఆదివారం బహుజన్ సమాజ్ పార్టీ అలంపూర్ చౌరస్తాలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎంసి కేశవ్‌రావు మాట్లాడుతూ (సర్పంచ్) ఎన్నికలలో పాల్గొనబో తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని, అసెంబ్లీ ఫలితాలపై ఎవ్వరు కూడా నిరుత్సాహ పడద్దు, ప్రజా తీర్పును మనం గౌరవించాలని ప్రజా సమస్యలపై మన పోరాటం



ఆపకుండా నిరంతరం పోరాడాలని అన్నారు. మన లక్ష్యం స్థానిక ఎన్నికలలో విజయం దిశగా మన కార్యాచరణ చేసుకోవాలని తెలిపారు. త్వరలో మండలాల వారిగా నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి పని విభజన చేసి మన పార్టీ నుండి 139 గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులను నిలబెట్టాలని తెలిపారు. కార్యక్రమంలో ఇటిక్యాల మండల అధ్యక్షులు యువరాజ్, సాతర్ల విజయ్, మానవపాడు ప్రదీప్, దొరబాబు, శేఖర్, ముప్పారావు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు తాలూకా కమిటీ ఎన్నిక..



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్‌హాల్‌లో నాగర్‌కర్నూల్ తాలూకా సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తీగల సుభాష్, కోశాధికారిగా తీగల జగదీష్, యూత్ కమిటీ అధ్యక్షులుగా కందురి కృష్ణకుమార్, ఉపాధ్యక్షులుగా తీగల దినేష్, కోశాధికారిగా జంగిటి రామ్ ప్రకాష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగ ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన తాలూకా కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు ఉన్నారు.

## జూరాల కుడి కాలువకు నీటి విడుదల

### నీటిని విడుదల చేయించిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

**ఇటిక్యాల,డిసెంబరు 24 ప్రభాతవార్త :** మండల పరిధిలోని జూరా ల కుడికాలువ కింద సాగుచేసిన పంటలకు కాల్వల ద్వారా నీటి విడుదల లేకపోవడంతో పంటలు ఎండిపోయే అవకాశం ఉందని మండల రైతులు తీవ్రంగా నష్టపోతారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. స్పందించిన ఆయన ప్రాజెక్టు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి జూరాల కుడి కాలువకు సాగునీటిని విడుదల చేసి రైతు లను ఆదుకోవాలని కోరగా స్పందించిన అధికారులు కాల్వకు నీటిని విడుదల చేశారు. అందుకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌కు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 28 నుంచి ప్రజాపాలన..!



సీఎం సమావేశానికి హాజరైన కలెక్టర్ జి. రవినాయక్

**జనవరి 6 వరకు అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో నిర్వహణ**

**ప్రతిరోజు రెండు గ్రామపంచాయతీలు, రెండు మున్సిపల్ వార్డులు కవరయ్యేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి**

**ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలకు సంబంధించి ప్రజాపాలన కార్యక్రమం**

**అర్హులైన లబ్దిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ**

**మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ వెల్లడి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 24 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్‌లు, ఎస్పీలతో సమావేశం నిర్వహించిన అనంతరం సాయంత్రం జిల్లా కలెక్టర్ ప్రజాపాలన నిర్వహణ విషయమై అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజాపాలన నిర్వహణపై సూచనలను ఇస్తూ 28వ తేదీ నుండి జనవరి 6,2024 వరకు ప్రతిరోజు ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా గ్రామ సభలు నిర్వహించాలని, సెలవు దినాలు, జనవరి 1 తప్పి తక్కిన అన్ని రోజులలో గ్రామసభలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని, అలాగే మండలానికి ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా ప్రతిరోజు ఉదయం 8 గం.ల నుండి 12 గం.ల వరకు ఒక గ్రామ పంచాయతీలో, మధ్యాహ్నం 2 నుండి 6 గం.ల వరకు మరో గ్రామ పంచాయతీలో, అలాగే మున్సిపల్ వార్డులలో సైతం కార్యక్రమాన్ని నిర్వహించి అర్హులైన లబ్దిదారుల నుండి దరఖాస్తులను తీసుకోవాలని, ఈ దరఖాస్తులన్నింటిని డిజిటలైజ్ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే స్వీకరించిన తర్వాత రిజిస్టర్‌లో నమోదు చేసుకుని దరఖాస్తుదారుకు రశీదు సైతం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు మండలంలో తహసిల్దార్ అధ్యక్షతన ఒక బృందాన్ని, ఎంపిడిఓ అధ్యక్షతన మరో బృందాన్ని ఏర్పాటు చేయాలని, మండలాలలో ఎక్కువ గ్రామ పంచాయతీలు ఉంటే ఎక్కువ టీమ్‌లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈనెల 25 మధ్యాహ్నం 12 గం.ల లోగా షెడ్యూల్ సమర్పించారని ఆదేశించారు. గ్రామసభల నిర్వహణలో భాగంగా ముందుగానే రూపొందించిన దరఖాస్తులను లబ్దిదారులకు ఇవ్వడం జరుగుతుందని, ఇంటికో దరఖాస్తు చొప్పున ఇవ్వాలని, 6 గ్యారంటీలకు సంబంధించి లబ్దిదారులకు ఏమి అవసరం ఉందో దరఖాస్తులో నింపి సిద్ధంగా పెట్టుకునేలా లబ్దిదారులకు చెప్పాలని, అనంతరం దరఖాస్తులను తిరిగి తీసుకోవాలని చెప్పారు. గ్రామసభలో ప్రతి టీంలో 8 నుండి 10 మంది సిబ్బందిని నియమించాలని 8 నుండి 10 కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామసభ అయిపోయిన తర్వాత గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రతిరోజు గ్రామంలో మిగిలిపోయిన వారినుండి దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. అదేవిధంగా అర్బన్ ప్రాంతాలో సైతం దరఖాస్తులను స్వీకరించాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ప్రజలకు ఆయా పథకాల గురించి ముందే వివరించాలని, గ్రామసభ నిర్వహణ సందర్భంగా లబ్దిదారులకు తాగునీరు నీడ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంతేకాక ప్రతి గ్రామ పంచాయతీ వద్ద ప్రాథమిక చికిత్స శిబిరం ఏర్పాటు చేయాలని డిఎంహెచ్‌ఓను ఆదేశించారు. జిల్లా ఇంఛార్జి మంత్రి షెడ్యూల్ ఆమోదంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల ప్రత్యేక అధికారులపై ఉందని అన్నారు. స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్‌లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, మున్సిపల్ కమిషనర్లు విడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయండి..!

### ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మంత్రి జూపల్లి

**కొల్లాపూర్,డిసెంబరు 24 ప్రభాతవార్త :** నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాజెక్టుల నిమిత్తం భూసేకరణ పనుల్లో వేగం పెంచాలని, మైనర్ ఇరిగేషన్ పనులు త్వరితగతిన పూర్తి చూసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు.డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో మహాత్మాగాంధి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిధిలోని సింగోటం జలాశయం, జూరాల ఎడమ కాలువ పరిధిలోని గోపాల్‌దిన్నె జలాశయాల్ని కలిపే లింకు కెనాల్ పనుల పురోగతి భూసేకరణపై మంత్రి సమీక్ష నిర్వహించారు. మహాత్మాగాంధి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిధిలోని సింగోటం, జలాశయం నుంచి జూరాల పరిధిలోని గోపాల్‌దిన్నె జలాశయం నింపడం ద్వారా దిగువనున్న 35 వేల ఎకాలకు సాగునీరు అందించడం లక్ష్యంతో లింకు కెనాల్ పనులకు రూపకల్పన చేశారు. నత్తనడకన పనులు కొనసాగుతుండడంపై మంత్రి ఆరా తీశారు. భూసేకరణలో జాప్యం కారణంగా పనులు ఆలస్యం అవుతున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. వెంటనే స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు భూసేకరణ సమస్యలపై ఇప్పటికైనా నీటిపారుదల రెవెన్యూ శాఖ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, పరిహారం సంగతి తేలితే పనులు వేగం అందుకునే అవకాశం ఉందని ఆ దిశగా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కెనాల్ నిర్మాణం వల్ల భూములు కోల్పోతున్న వాళ్లంతా చిన్న, సన్నకారు రైతులేనని వారికి సరైన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి ప్రతిపాదనలను వెంటనే రూపొందించి నివేదికను సమర్పించాలని చెప్పారు. రెవెన్యూ అధికారుల సమన్వయంతో పనిచేసి త్వరితగతిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, దీనిపై జిల్లా కలెక్టర్‌తో కూడా మాట్లాడుతానని మంత్రి జూపల్లి తెలిపారు. వారు మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా భూసేకరణ ప్రక్రియను పూర్తిచేసి కెనాల్ పనులు చేపట్టే విధంగా దృష్టి సారించాలన్నారు. ఈ పనులు పూర్తయితే చివరి ఆయకట్టు వరకు నీళ్ల ఇవ్వడానికి అవకాశం ఉంటుందని అప్పుడు రైతులు పంటలు సాగు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా 1500 ఎకరాల ఆయకట్టుకు నీరందించే జిల్దార్ తిప్పచెరువు పనుల పురోగతిపై మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు.జిల్దార్ తిప్ప చెరువు నింపడానికి ప్యాకేజీ 30తో పాటు బాచారం, యాపట్ల, మారేడ్‌మాన్ దిన్నె, జిల్దార్‌తిప్ప గ్రామాల పరిధిలోని ఆయకట్టుకు నీరందించే పనులకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు తెలియజేశారు. నీటి లభ్యత ఉన్నచోట చెరువుల ద్వారా పూర్తిస్థాయిలో డిస్ట్రిబ్యూటర్ కింద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాగునీరందించాలని పేర్కొన్నారు. ప్రధానంగా చెరువుల కింద ఎంత ఆయకట్టు ఉందో నీటి పారుదల శాఖ ఇంజనీర్లు, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో వాస్తవ వివరాలు అందించాలని సూచించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అదేవిధంగా ఇరిగేషన్ పనులలో అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని చెప్పారు. ఈ సమీక్ష సమావేశంలో స్ఈఈ విజయ భాస్కర్‌రెడ్డి, ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, సంజీవ్‌రావులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన శ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు..

### ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ.. అంజన్న ఆలయంలో విశేష పూజలు..



స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

**మక్తల్,డిసెంబరు 24 ప్రభాతవార్త :** పట్టణంలో వెలసిన శ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం సందర్భంగా పట్టణంలోని బ్రాహ్మణ వాడలో గల ఉత్తరాది మఠంలో పంచోపచార పూజలు ఘనంగా నిర్వహించారు. పడమటి అంజన్న ఉత్సవ విగ్రహానికి ఉత్తరాది మటంలో విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఉత్తరాది మఠం నుండి స్వామివారి ఉత్సవ విగ్రహాలను భాజా భజంత్రీలు, భజనలతో పల్లకిలో ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం ఆలయం వద్ద ఉత్సవమూర్తులకు ఆలయ ధర్మకర్త పి. భీమచార్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు పి. ప్రాణేశాచారి ధ్వజారోహణం చేసి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ గావించారు. తదుపరి స్వామివారికి విశేష పూజలు, అర్చన అభిషేకాలు అలంకరణ చేశారు. సాయంత్రం స్వామివారికి గజవాహన సేవ నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణలో పలువురు భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త పి. భీమాచార్య, మాన్వి రామారావు,ఉత్తరాది మఠం వ్యవస్థాపకులు యేగేష్‌చారి, అర్చకులు ప్రాణేశాచారి, శ్యామ్‌సుందర్ జోషి, అరవిందాచారి, ఆలయ మేనేజర్ శ్యాంసుందరాచారితో పాటు రాఘవేంద్ర ఆచార్య, వాదిరాజు, విజయేంద్రచారి, కరణం గోవిందరాజు, సురెంద్రచారి, గురురాజారావు, మటమ్ కిష్టాచారి, అశోక్‌గౌడ్, భీమ్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, మల్లికార్జున్, శ్రీనివాసులు, మహిళా భజన మండలి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి..

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అరుణ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. అరుణ్‌కుమార్

**చిన్నంబావి,డిసెంబరు 24 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో జరిగిన తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో ప్రథమ మహాసభ రాజు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన పి. అరుణ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న సుమారు 50 వేల మంది కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి , వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మిక చట్టాలను, హక్కుల్ని కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసాల వల్ల గ్రామ పంచాయతీ కార్మికులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు అసెంబ్లీ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పారని అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు నిరంతరం పోరాఅలే మార్గంగా ఎంచుకుని ఐఎఫ్‌టియు సంఘం పటిష్టం చేయడం కోసం ప్రతి కార్మికుడు పని చేయాలని కోరారు. ఈ మహాసభను ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదుట్ల కుర్మయ్య, మాజీ పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ మన జిల్లాలో నిర్వహిస్తున్న రాష్ట్ర, జిల్లా మహాసభ విజయవంతం కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. అనంతరం 13 మందితో మండల నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. నూతన మండల అధ్యక్షునిగా రాజు, ఉపాధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి గోవిందమ్మ, సహాయ కార్యదర్శి నరసింహ, కోశాధికారి మానస, సభ్యులుగా పద్మ, బాలపీరు, రవి, అభిశాలి, గోవిందు, వెంకటేష్, బాలస్వామి, పకీరమ్మలను ఎన్నుకోవడం జరిగింది.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీ రాములు




అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎంపీ రాములు

**కల్వకుర్తి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలం గుండూర్ గ్రామంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను ఎంపీ పోతుగంటి రాములు ఆదివారం పరిశీలించారు. గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల, వెటర్నరీ ఆసుపత్రి, పల్లె దవా ఖాన, పాలశీతలీకరణ కేంద్రాలను త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు. గ్రా మంలో వాడ వాడ తిరుగుతూ చేపట్టబోయే పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కమ్యూనిటీ హాల్స్, సీసీ రోడ్డుకు నిధులు మంజూరు చేస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రావు, వార్డు మెంబరు వెంకటయ్య, లక్ష్మయ్య, గ్రామస్తులు కుమారస్వామి, శ్యాం, రాజు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న మున్సిపల్‌చైర్మన్

**కల్వకుర్తి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**కల్వకుర్తి మున్సిపాలిటికి చెందిన సయ్యద్ నవాజ్ కుటుంబాన్ని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. మృతుడి కుటుంబాన్ని మున్సిపల్ చైర్మన్ పరామర్శించి రూ.35వేల ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహేద్, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, కౌన్సిలర్లు బోజిరెడ్డి, సూర్యప్రకాష్‌రావు, సైదులుగౌడ్, తాహేర్‌అలీ, నాయకులు చెన్నకేశవులు, సయ్యద్ ముజ్జు, ఖాదర్, అబ్దుల్ ఖాదర్, అన్వర్, ముక్రంఖాన్, హసన్, అహ్మెద్, షన్న తదితరులు ఉన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ


నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 24, (ప్రభాతవార్త):** నూతన సంవత్సరం 2024 అందరికి మంచి జరగాలని చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్ 2024 చైర్మన్ ఆదివారం ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, ముది రాజ్ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి రమేశ్, ప్రధాన కార్యదర్శి ధర్నా బోయిన శ్రీనివాస్, కోశాధికారి జవా జీ అశోక్, ఉపాధ్యక్షుడు పసులాది కుమార్, సలహాదారులు జవాజీ బిక్షపతి, ధర్నాబోయిన ఆనంద్, హరినాథ్, గణేశ్, శేఖర్, మల్లేశ్, రమేశ్ విజయ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కడ్తాల్,డిసెంబరు 24 (ప్రభాతవార్త) :** ఆనందం ఉద్వేగం ఆప్యాయత పలకరింపులు చిన్ననాటి జ్ఞాపకాలు చిలిపి ముచ్చట్లు సెల్ఫీలు మధురమైన జ్ఞాపకాలతో ఆ ప్రాంతమంతా సందడిగా నెలకొంది. కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1997, సంవత్సరంలో ఎస్ఎస్‌సి పూర్తి చేసుకున్న విద్యార్థులు దాదాపు 26 సంవత్సరాల తర్వాత ఈరోజు ఆదివారం కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామంలో శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకోవడంతో వారి సంతోషాలకు అవధులు లేకుండా పోయాయి. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. భవిష్యత్తులో పలు సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రావు, సురేందర్‌రెడ్డి, బుచ్చయ్య, చంద్రయ్య, రాములు, రాజవర్ధన్‌రెడ్డి, వెంకటయ్య, సుభాషిణి, సమత, సుగుణ, సురేఖలు పాల్గొన్నారు.

## జీవో 317ను వెంటనే ఎత్తేయాలి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

**యాచారం డిసెంబరు24,(ప్రభాతవార్త :** జీవో 317తో ప్రభుత్వ ఉద్యోగులకు ఎంతో ఇబ్బంది కలుగు తుందని వెంటనే జీవో 317ను ఎత్తివేయాలని స్థానికత సాధన సమితి తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసి 317 జీవోతో జరిగే నష్టాన్ని వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి స్పందిస్తూ మీకు జరిగిన అన్యాయంపై పూర్తి అవగాహన ఉందని ఇది ముఖ్యమంత్రి దృష్టిలో కూడా ఉందని స్థానికులకు న్యాయం చేసే బాధ్యత నేను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస రావు,శ్రీశైలం ఆర్థిక కార్యదర్శి చక్రపాణి,అసోసియేషన్ అధ్యక్షుడు అచ్చన మల్లేష్, ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్, లింగస్వామి,కార్తీక్,అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా గౌతమ్ పోర్ట్ నియామకం



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతీ హోలీకేరిని రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేస్తు సాధారణ పరిపాలనా విభాగంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. అదే విధంగా రంగారెడ్డిజిల్లాకు నూతన కలెక్టర్‌గా 2015 బ్యాచ్ చెందిన గౌతమ్ పోర్ట్‌ను నియామిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది. గౌతమ్ పోర్టు ప్రస్తుతం మేడ్చల్ జిల్లా కలెక్టర్‌గా పని చేస్తూ పూర్తి స్థాయిలో అదనపు బాధ్యతలను రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా నియమించింది.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### మహనీయుడి స్ఫూర్తితో ముందుకు సాగుదాం
### టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేష్‌యాదవ్


కీసరలో అంబేద్కర్ జ్ఞానమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

**కీసర,డిసెంబరు24,ప్రభాతవార్త:** ఈ దేశంలోని సబ్బండా వర్గాల అభ్యున్నతికి రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అం బేద్కర్ చేసిన కృషి మరువలేనిదని ఆ మహనీయుడి స్ఫూర్తితో ముందుకు సాగుతూ అణగారిని వర్గాల హక్కులను సాధించుకోవాలని మేడ్చల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కీసర గ్రామ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 100వ జ్ఞానమాల కార్యక్రమానికి వారు ముఖ్య అతిధిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహనికి పూలమా వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలోని అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు.అందుకే ఆయన స్ఫూర్తితోనే మన హక్కుల సాధన కోసం ముందుకు సాగుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోల క్రిష్ణ యాదవ్,ప్రధాన కార్యదర్శి దాయర శ్రీనివాస్,వైస్ ఎంపిపి జలాల్‌పురం సత్తిరెడ్డి,ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్ కుమార్, కీసర వార్డు సభ్యురాలు రామిడి ప్రభాకర్‌రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,మహిళా కాంగ్రెస్,బిసి సెల్,ఎన్ఎస్‌యుఐ, ఎస్‌సి సెల్,ఎస్‌టి సెల్ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవలు మరువలేనివి

### ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి


కీసరలో అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్మే మల్లారెడ్డి

**కీసర,డిసెంబరు24,ప్రభాతవార్త:** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలు మరువలేవని మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన కీసరలోని అంబేద్కర్ విగ్రహనికి 100వ జ్ఞానమాల కార్యక్రమానికి హజరై అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ,సర్పంచ్ నాయకపు మాధురి,ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్‌శర్మ,వార్డు సభ్యులు,అంబేద్కర్ సంఘం నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్‌ను జిల్లాగా ఏర్పాటు చేయాలి

**కొడంగల్,డిసెంబర్ 24ప్రభాతవార్త** కొడంగల్‌ను రెవెన్యూ డివిజన్‌కు బదులుగా జిల్లాగా ప్రకటించాలని భారత్ ముక్తి మోర్చా బహుజన్‌క్రాంతి మోర్చా జిల్లా నాయకులు సూర్యానాయక్ డిమాండ్ చేశారు.ఆదివారం కొడంగల్‌లో ప్రజా సంఘాల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు గత కొన్ని రోజులుగా కొడంగల్‌ను రెవెన్యూ డివిజన్ చేయాలంటూ సర్వే జరుగుతున్న నేపథ్యంలో అన్ని అర్హతలు ఉన్న కొడంగల్‌ను జిల్లాగా ప్రకటించడమే మేలు అన్నారు. విద్య, వైద్యం,ఉపాధి వలసల నివారణలో అమడదూరంలో ఈ నియోజకవర్గంను రెవెన్యూ డివిజన్ కన్నా జిల్లాగా ప్రకటించాలన్నారు.కార్యక్రమంలో లంబడా హక్కుల పోరాట సమితి తాలూకా నాయకులు తార్యానాయక్,దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం సాయిలు, సామ్యానాయక్,నర్సింగ్‌నాయక్,పరుశురాం, బాలు,గోవింద్, రవి, లోక్యానా యక్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు

# జోరుగా రేషన్ బియ్యం దందా..

**రైస్‌మాముల్లే కేంద్రంగా నిర్వహణ**
**పీడీఎస్ రైస్ సేకరణకు ప్రత్యేక టీంలు**
**కిలో రూ.10 నుంచి 25కు విక్రయం**




**మాడ్గుల,డిసెంబర్24,ప్రభాతవార్త:** పేదల దరికి చేరాల్సిన ప్రజాపంపిణీ బియ్యం పక్కదారి పడుతోంది. అస్లెంబీ ఎన్నికల నేపథ్యంలో నిఘా పెరగడంతో రెండు నెలల బియ్యం అక్రమ రవాణకు అడ్డుకట్ట పడింది. ఎన్నికలు పూర్తికాగానే మళ్లీ బియ్యం దందా జోరందుకుంది. మాడ్గుల మండలంలోని ఇర్విన్,నాగిళ్ల, ఆర్కపల్లి, అందుగుల, బ్రాహ్మణపల్లి, కలకొండ, మాడ్గుల, కొల్కులపల్లి, అన్నెబోయిన్‌పల్లి, అపారెడ్డి పల్లి గ్రామాలతో పాటు పలు తాండలలో బియ్యం దందా మూడు పూవులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఆమన్ గల్లు, కల్వకుర్తి,చింతపల్లి,మండలంలోని,చూటు పక్కల ఉన్న కొందరు రైస్ మిలర్లు అక్రమార్కులు అడ్డాగా చేసుకుని దందా చేపడుతున్నారు.గ్రామాలు,తాండల్లో బియ్యం కొనుగోలుకు ఏజెంట్లను నియమించుకుని తక్కువ ధరకు రేషన్ బియ్యం సేకరిస్తున్నారు. సేకరించిన బియ్యం రాత్రి,మధ్యాణం వేళలలో గుట్టుచప్పుడు కాకుండా ఆటో,బులోరా వాహణలలో బియ్యం తరిలిస్తు న్నారు. మండలంలో రేషన్ బియ్యం దందాకు పోలీస్ క్రింది స్థాయి సిబ్బంది అండదండలతో బియ్యం మాఫియా దందాను నిర్వహిస్తుదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.గ్రామాల్లో కిలో బియ్యం 10 రూపాయలకు కోనుగోలు చేసి25 నుండి30 రూపాలయకు విక్రయిస్తున్నట్లు సమాచారం.

**కొనుగోళ్లకు ప్రత్యేక ఏజెంట్**

మండలంలోని వివిద గ్రామాలలో రేషన్ దందా నిర్వహకులు ప్రత్యేకంగా ఏజెంటను నియమిచుకున్నారు. ఏజెంట్ రేషన్ షాపుల నుండి బియ్యం రాగానే ఇంటింటికి తిరిగి బియ్యం సేకరించి వ్యాపారులు రాగానే ఆటో, బులోరా వాహణలలో బియ్యంని కల్వకుర్తి, ఆమనగల్లు,చింతపల్లి తదితరు మండల కేంద్రాలకు తరలిస్తునట్లు సమాచారం.

**అధికారులపైనా అనుమానాలే...**

గ్రామాల్లో బహిరంగంగా రేషన్ బియ్యం కొనుగోళ్ల జరుగుతున్నా అరికట్టాల్సిన అధికారులు మాత్రం మౌనం దాల్చుతున్నారన్న విమర్శలున్నాయి.అక్కడక్కడ గతంలో దాడులు నిర్వహించి పట్టుకుని కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం పోలీస్,రెవిన్యూ శాఖ అధికారులకు ఖచ్చితమైన సమాచారం ఉన్నా దాడులు నిర్వహిచడం లేదని ఆరోపణలు ఉన్నాయి.దీంతో మండలంలో రేషన్ దందా మూడుపూవులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. దీనికి అడ్డుకట్ట పడేనా అని మండల ప్రజలు అంటున్నారు.

# కొడంగల్‌కు మహర్దశ

**సిడిఎంఏ డైరెక్టర్ ఆదేశాలతో అధికారుల సర్వేలు**
**రూ.400 కోట్లతో ప్రణాళికలు సిద్ధం**


ప్రభుత్వ భూని సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

**కొడంగల్,డిసెంబర్ 24ప్రభాతవార్త** సీఎం రేవంత్‌రెడ్డి స్వంత నియోజకవర్గం కొడంగల్‌కు మహర్దశ రానుంది. అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైన కొడంగల్ నియోజకవర్గం అభివృద్దిలో గజ్వేల్,సిద్దిపేట్,సిరిసిల్లా తరహాలో అభివృద్దిలో కొత్త పుంతలు తొక్కనుంది.సీఎం ఆదేశాలతో ఈనెల 21న సిడిఎంఏ డైరెక్టర్ హరిచందన, మున్సిపల్ ఉన్నతాధికారులు,రెవెన్యూ అధికారులతో కలిసి కొడంగల్‌లో సుడిగాలి పర్యటనతో ఇక్కడ కొనసాగుతున్న అభివృద్ది పనులను పరిశీలించారు.కొడంగల్‌కు కావాల్సిన అభివృద్ధి పనులపై యుద్ద ప్రాతిపదికన రెండు రోజుల్లో నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.సిడిఎంఏ డైరెక్టర్ ఆదేశాలతో మున్సిపల్,రెవెన్యూ అధికారులు ఆగమేఘాలపై సర్వేలు చేపట్టారు. రూ.400కోట్లకు సంభందించిన అభివృద్ది పనులపై నివేదికలు రూపొందించినట్లు సమాచారం. అందులో అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డు వెడల్పు,సీసీ రోడ్లు,పార్కుల సుందరీకరణ,మినీ స్టేడియం,ఇండోర్ స్టేడియం, మున్సిపల్ నూతన భవనం,చెర్వుకట్ట డబుల్ రోడ్డు తదితర వాటికి సంభందించి ప్రణాళికలు రూపొందించినట్లు విశ్వసనీయ సమాచారం.మరోపక్క కొడంగల్ మండలంలో ప్రభుత్వ భూములను గుర్తించే పనుల్లో రెవెన్యూ అధికారులు నిమగ్నమైయ్యారు.ఈ మేరకు శనివారం తహశీల్దార్ విజయ్‌కుమార్,సర్వే అధికారులతో కలిసి పట్టణ శివారులోని సిద్దనొంపు సమీపంలోని ప్రభుత్వ భూమిని సర్వే చేపట్టి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు సమాచారం. విద్యాలయాలు,ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు సంభందించి ప్రభుత్వ భూమిని సర్వే చేసినట్లు తెలుస్తుంది.


పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభిమానులు

## భువనగిరికి చేరుకున్న పాదయాత్ర

**షాద్‌నగర్, డిసెంబర్ 24, (ప్రభాతవార్త) :** అభిమాను నాయకుడు వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వీర్లపల్లి శంకర్ అభిమానులు పెద్ద ఎత్తున షాద్‌నగర్ నుంచి యాదాద్రి లక్ష్మీనరసింహ్మా స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర చేపట్టారు. అందులో భాగంగా మూడో రోజు అయిన ఆదివారం సాయంత్రం భువనగిరి వరకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు స్థానిక మీడియాతో మాట్లాడుతూ... శంకరన్న ఎమ్మెల్యేగా గెలుపొందితే యాదాద్రికి పాదయాత్రగా వచ్చి మొక్కులు చెల్లించుకుంటామని మొక్కున్నామని అనుకున్నట్లే ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగిందని అన్నారు. నరసింహ్మాస్వామి మొక్కును చెల్లించుకోవడానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభిమానులంతా ఎకమై గత మూడు రోజులుగా పాదయాత్ర చేస్తున్నామని, నేడు భువనగిరి చేరుకోవడం జరిగిందని వారు ఫోన్ ద్వార సమాచారం అందజేశారు. పాదయాత్రగా తరలి వెళ్లినవారిలో మాజీ ఎంపీటీసీ తుపాకుల శేఖర్, రాయికల్ శ్రీనివాస్, లింగారెడ్డిగూడ ఆశోక్, దేవగిరి నవీన్, రంగాపూర్ జ్ఞానేశ్వర్, కొత్తూరు నర్సింలు, రాజు, సుదర్శన్, నరేష్, అంజియాదవ్, మంకాల శ్రీశైలం, శివ, చంటి, రామప్ప, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, డిసెంబర్ 24. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటి పరిధిలోని గిర్మాపూర్‌లో నిర్వయించిన నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వయించారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

**ధారూర్ డిసెంబరు24,ప్రభాతవార్త :** విద్యుత్ సమస్యల పరిష్కారం కృషి చేస్తామని అసిస్టెంట్ ఇంజనీరింగ్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని అంతరం గ్రామంలో పంట పొలాల్లో ఆయన సందర్శించి ,వేలాడుతున్నది తీగలను గుర్తించి ఉన్న తాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఉన్నతాధికారుల ఆదేశాలతో గ్రామంలో వేలాడుతున్న తీగల సమస్య పరిష్కరించారు.ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ...అలాగే ఇకముందు ఎలాంటి సమస్యలు ఉన్న వికారాబాద్ ఏడిఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల సేవా కేంద్రంలో ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచిం చారు. ఆయనతో పాటు లెన్‌మెన్ మల్లికార్జున్ జయదీప్ ఉన్నారు.


సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఏఈ వేణుగోపాల్ రెడ్డి

## చేవెళ్లను కమ్మేసిన పొగమంచు



**చేవెళ్ల, డిసెంబర్ 24 ప్రభాతవార్త :** చేవెళ్ల ప్రాంతంలో దట్టమైన పొగ మంచు కమ్ము కుంది. ఉదయం నుంచి దట్టంగా పొగమంచు కురుస్తుండడంతో రహదారు లపై వాహనాలు నెమ్మదిగా ముందుకు వెలుతున్నాయి. ప్రయాణికులు కూడా రహదారులపై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం పొలాలకు, ఇతర పనులకు వెళ్లే వాళ్లకు చాలా ఇబ్బందిగా మారింది. బయటకు రావాలంటే జనం వణికిపోతున్న పరిస్థితి కనిపిస్తుంది.

# కష్టపడి చదువుకుని అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి

**తెలంగాణ రాష్ట్ర జీఎస్టీ, కస్టమ్స్ ముఖ్య కమిషనర్ సందీప్ ప్రకాష్**


విద్యార్థులకు బహుమతులు అందజేసిన తెలంగాణ రాష్ట్ర జీఎస్టీ, కస్టమ్స్ ముఖ్య కమీషనర్ సందీప్ ప్రకాష్

**మేడ్చల్, డిసెంబర్ 24. ప్రభాతవార్త :** విద్యార్థులు సృజనాత్మకతతో కూడిన విద్యను అభ్యసించి, అనుకున్న లక్ష్యాలను చేధించాలని తెలంగాణ రాష్ట్ర జీఎస్టీ, కస్టమ్స్ ముఖ్య కమీషనర్ సందీప్ ప్రకాష్ అన్నారు. మేడ్చల్ మండలం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని డీఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 21వ వార్షిక క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనె లక్ష్యాన్ని ఎంచుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలని, విద్యకు సృజనాత్మకతను జోడించాలని సూచించారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించి గుర్తింపు సాధించాలని, క్రీడల వల్ల గెలుపోటముల విలువను తెలియజేస్తాయని అన్నారు. అదే విదంగా విద్యార్థులను ఏకతాటిపైకి తీసుకొస్తాయన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వయించి అలరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల చైర్మన్ దయానంద్ అగర్వాల్, డెరెక్టర్లు అంజిని కుమార్ అగర్వాల్, సంజయ్ అగర్వాల్, గార్వ్ అగర్వాల్, ప్రిన్సిపల్ షణ్ముగం పరమ శివన్, పాఠశాల పూర్వ విద్యార్థిని, సినీ నటి సిమ్రాన్ చౌదరీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మంత్రిగా శ్రీధర్ బాబు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** రాష్ట్రంలోని 10 జిల్లాలకు మంత్రులను నియ మించింది. దీంలో భాగంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మంత్రిగా దుద్దిళ్ళ శ్రీధర్ బాబును ఆదివారం నియమించారు. శ్రీధర్‌బాబు ప్రస్తుతం ఐటీ మరియు పరిశ్రమల శాఖ,శాసన సభ వ్యవరాల మంత్రిగా శ్రీధర్‌బాబు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## ఘనంగా మోత్కుపల్లి మల్లన్న జాతర ఉత్సవాలు


జాతర ఉత్సవాల్లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీత మహేందర్‌రెడ్డి

**కోట్‌పల్లి,డిసెంబరు 24, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో నిర్వహించిన మల్లన్న స్వామి టెంపుల్ జాతర ఉత్సవాలు గతమూడు రోజుల నుంచి శ్రీ మేడలమ్మ, కేతమ్మ, సమేతంగా, మల్లన్న స్వామి విగ్రహ ప్రతిష్టాపన, యజ్ఞులు, నిర్వహించారు. ఆదివారం నాడు మల్లన్న స్వామి కళ్యాణం, మరియు బోనాలతో మహిళలు పెద్ద ఎత్తున్న జాతర ఉత్సవాల్లో యువకులు, చిన్నారులు గ్రామస్థులు పెద్ద ఎత్తున్న పాల్గోన్న ఈ జాతర ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీత మహేందర్‌రెడ్డి హజరై స్వామి వారిని దర్శించుకున్నారు, అంత ముందు మోత్కుపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేశారు, ఈకార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి, పి,నర్సింహరెడ్డి, మాజీ సర్పంచు శ్రీనివాస్‌గౌడ్, మోత్కుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, యువ నాయకులు దుర్గంచెర్వు పాండు, ఖాజా, గ్రామస్థులు తదితరులు పాల్గోన్నారు.


ఆమనగల్లులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి బతుకమ్మను అందజేస్తున్న దృశ్యం

## ఆమనగల్లు అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తా : ఎమ్మెల్యే

**ఆమనగల్లు, డిసెంబర్23, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని, సమన్వయంతో ముందుకుసాగుతూ దానిని సాధించుకోవాలని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రజాసమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి ప్రజాప్రతినిధులు పాటుపడాలని పార్టీలకతీతంగా కలిసి వస్తేనే ఆశయం నెరవేరుతుందని ఆయన చెప్పారు. ఆమనగల్లు పట్టణంలో విద్యానగర్ కాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం విద్యానగర్ కాలనీ ఆత్మీయ పండగ సమ్మేళనంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఠాకూర్ బాలాజీసింగ్, చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య ముఖ్య అతిథిగా హాజరైనారు. అసోషియేషన్ అధ్యక్షుడు ఎంఏ పాష అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడారు. పూర్వపు ఆమనగల్లు సమితీ అన్ని విధాల అభివృద్ది చెందవలసిన అవసరం ఎంతైన ఉందన్నారు. మౌలిక వసతుల కల్పనకు మొదటి ప్రాధాన్యతనిస్తామని, రోడ్లు, డ్రైనేజీ, త్రాగు నీటికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎన్నికల ముందు రాజకీయాలు ప్రాధాన్యతనివ్వాలని ఎన్నికల ఫలితాల తరువాత ప్రజా సేవలో పార్టీలకతీతంగా అందరూ భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. శాసనసభ్యుడిగా నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. అసోషియేషన్ ప్రతినిధులు జిల్లెల సుదర్శన్‌రెడ్డి, వర్కాల శేఖర్, శేఖర్, వెంకటేశ్వర్‌రెడ్డి, జంగయ్య, పాండు నాయక్, పంతునాయక్, దోనాదుల సత్యం, సోనజయరాంనాయక్, పెద్దయ్య, అప్పం తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, వస్పుల శ్రీశైలం, అప్పం శ్రీను, అవ్వారి శివలింగం, ఎంగలి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## కన్నుల పండుగగా అయ్యప్ప పడిపూజ

**మొయినాబాద్, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** మొయినాబాద్ మండలం చిన్న మంగలారం గ్రామంలో అయ్యస్వామి పడిపూజ కన్నుల పండుగగా ఆదివారం నిర్వహించారు. పూజలో ముఖ్య అతిథిగా హాజరైన చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ ఇన్‌చార్జి పామెన భీమ్ భరత్‌ను సన్మానించారు. అయ్యప్ప స్వాములు అంతా స్వామి వారిని భక్తి శ్రద్దలతో కొలుస్తూ తీర్థ ప్రసాదాలు, నైవేద్యాలు సమర్పించారు. అభిషేకాలు మంగళహారతులు పాటలు పాడుతూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భీమ్ భరత్‌తో పాటు మండల అధ్యక్షుడు తమ్మలి మాణయ్య, గ్రామసులు పలు గ్రామాల నుంచి స్వాములు హాజరయ్యారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.


చిన్న మంగలారంలో కన్నుల పండుగగా జరిగిన అయ్యస్వామి పడిపూజలో పాల్గొన్న చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి పామెన భీమ్ భరత్